క్లుప్తంగా

యాజమాన్య పద్ధతులు పాటించండి

పామర్రు: నారుమళ్ల సమయంలో ప్రతిఒక్కరూ యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ శివ నాగరాణి పేర్కొన్నారు. మండలంలోని ఉండ్రపూడి, పోలవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పనిసరిగా విత్తన శుద్ధి పాటించాలన్నారు. దీని వలన వరి పంటలో కలుపు పురుగు రాదన్నారు.

మండల అధికారులు, సిబ్బందికి శిక్షణ

గుడివాడరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ 2025–26కు సంబంధించి కెపాసిటీ బిల్డింగ్ అండ్ ట్రెనింగ్ ప్రోగ్రామ్‌ను ఎంపీపీ గద్దె పుష్పరాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఒక్క రోజు శిక్షణను నిర్వహించారు. ఎంపీడీఓ విష్ణుప్రసాద్, తహసీల్దార్ టి.కిరణ్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉయ్యూరు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి రాజేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్లో గ్రామపంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌పై అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలకు బుధవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. వివిధ అంశాలపై డీఎల్‌డీఓ రాజేష్, డెప్యూటీ ఎంపీడీఓ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో పంచాయతీలు అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామకష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈఓపీఆర్డీ అశోక్, మండల పరిషత్ ఏఓ రమణరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు జయలక్ష్మికి సత్కారం

ముదినేపల్లి రూరల్: మండలంలో 20 సంవత్సరాలుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలిని బుధవారం ఘనంగా సత్కరించారు. మండలంలో పెదపాలపర్రు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జయలక్ష్మి పామర్రు మండలం కొండిపర్రు పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెను హెచ్ఎం రఘురామయ్య, ఉపాధ్యాయురాలు విజయకుమారి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

పోలీసుల అదుపులో 10మంది జూదరులు

తోట్లవల్లూరు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్న ఘటన తోట్లవల్లూరులో జరిగింది. మండలంలోని పాములలంక ఏరియాలో జరుగుతున్న పేకాట శిబిరంపై పమిడిముక్కల సీఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం మెరుపు దాడి జరిపారు. ఈ దాడిలో 10 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. రూ. 48,540, తొమ్మిది సెల్‌ఫోన్లు, ఆరు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పేకాట శిబిరంపై దాడి

వేములమడ(మొవ్వ): మొవ్వ మండలం వేములమడ శివారు పంట పొలాల్లో సాగుతున్న పేకాట శిబిరంపై మంగళవారం రాత్రి కూచిపూడి ఎస్ఐ కేఎస్ విశ్వనాథ్ తన సిబ్బందితో దాడి చేశారు. ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5,700ను స్వాధీనం చేసుకున్నారు.

కోళ్ల వ్యర్థాలతో రైతుల ఆందోళన

పమిడిముక్కల: మేడూరు శివారు జువ్వలపాలెం చెరువులో పాటదారుడు చేపలమేతగా కోళ్ల వ్యర్థాలను చెరువులోకి వదులుతున్నారు. బుధవారం వ్యర్థాలను డ్రమ్ముల్లో వేసుకొని చెరువు వద్దకు తీసుకెళ్లారు. కటింగ్ మిషన్‌లో వ్యర్థాలను వేసి ముక్కలు చేసి చెరువులోకి వదులుతున్నారు. దీనిపై చెరువు చుట్టుపక్కల పొలాలున్న రైతులు అభ్యంతరం తెలిపారు. పట్టించుకోకపోవడంతో రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదపాలపర్రు సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గుడివాడ డివిజన్ విద్యుత్ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. పేరూరు, పెదపాలపర్రు, రెడ్డిపూడి, పర్నాస గ్రామాల్లో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను కొడతారన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రకటన

నా క్లయింట్, కృష్ణా జిల్లా, పామర్రు కాపురస్తులు శ్రీ నందిపాటి భాస్కరరెడ్డి (లేటు) గారి కుమారుడు నందిపాటి అక్షయ్ కుమార్ రిజిస్ట్రేషన్ నిమిత్తం ఒరిజినల్ డాక్యుమెంట్ తో ది. 02.07.2025 న పామర్రు నుండి విజయవాడ రిజిస్టర్ ఆఫీసుకు వెళుతున్న సందర్భములో వారి నాన్నమ్మ గారు అయిన నందిపాటి నారాయణమ్మ (లేటు) పేరున ఉన్న Doc. No. 3449/2007 గా కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఆస్తి యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు. సదరు డాక్యుమెంట్‌ను ఎవరైనా దుర్వినియోగం చేసిన యెడల మేము తీసుకొను చట్టబద్ధమైన చర్యలకు బాధ్యులు అగుదురు.

విజయవాడ, 10.07.2025. — తాడి శరత్ బాబు, అడ్వకేట్, డోరు. నెం. 40-9-94, సాయినగర్, విజయవాడ-520008, సెల్:93965 20400

ఆధ్యాత్మిక క్షేత్రం జ్ఞానసాయి సన్నిధి

నేడు గురుపౌర్ణమి వేడుకలు



విద్యుద్దీపాలతో వెలిగిపోతున్న జ్ఞానసాయి మందిరం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు శ్రీ మహా గణపతి ప్రయుక్త శ్రీ దత్తాత్రేయ సహిత జ్ఞానసాయి మందిరంతో పాటు అదే ప్రాంగణంలో తాజుద్దీన్ బాబా వారు కొలువైన తాజ్‌దర్బార్ ఒకేచోట కొలువయ్యాయి. ఈ అరుదైన ఆధ్యాత్మిక కేంద్రం దినదినప్రవర్ధమానమవుతోంది. జిల్లాలోని నలుమూలల నుంచి ఈ అరుదైన ప్రాంగణానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేస్తున్నారు. గురువారం శ్రీ జ్ఞానసాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అంగలూరు షిరిడీ సాయి సేవా సంఘం ప్రధాన నిర్వాహకుడు యలమంచిలి నాగమోహన్, లక్ష్మి దంపతులు 2006లో జ్ఞానసాయి మందిరాన్ని నిర్మించేందుకు పూనుకున్నారు. అనతి కాలంలోనే 2007 జనవరి 28న ప్రారంభించారు.

2009లో అద్దాల మండపం నిర్మాణం

2009 జనవరి 28న తాజ్‌కుటీర్ అద్దాల మండపాన్ని నిర్మించారు. మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతంలో మరో సాయిబాబాగా ప్రసిద్ధి పొందిన తాజుద్దీన్ అవధూతను ఈ కుటీర్‌లో ప్రతిష్ఠించారు. భక్తులు తమ రూపాన్ని కోటి అద్దాల్లో చూసుకునేలా రాజస్థాన్‌కు చెందిన చేయి తిరిగిన కళాకారులు ఈ మండపాన్ని తీర్చిదిద్దారు.

ఆకట్టుకుంటున్న పాలరాతి ప్రతిమలు


కుటీర్‌లో అనేకమంది అవధూతల చిత్రపటాలు భక్తులకు దర్శనమిస్తున్నాయి. రెండు అంతస్తుల అన్నదాన కేంద్రంలో వంట చేసే సాయి, ఆశీనులైన బాబావారి పాలరాతి ప్రతిమలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. నిత్య అన్నదాన క్యారేజీలను ఇంటింటికీ ఇక్కడి నుంచే పంపుతున్నారు. ప్రతి గురువారం భక్తులకు అన్నసమారాధనను నిర్వహిస్తున్నారు. పల్లకీపై స్వామివారి గ్రామోత్సవం, స్వామీజీలచే యజ్ఞయాగాదులు జరుగుతున్నాయి. ప్రతి నెలా తాజుద్దీన్ బాబాకు చందనాభిషేకం నిర్వహిస్తారు. చందనాన్ని కులమతాలకతీతంగా స్థానిక ముస్లిం భక్తులు తీసుకొస్తారు. జిల్లాలో భక్తులతో పాటు హైదరాబాదు, గుంటూరు, ఏలూరు, పాలకొల్లు, గుడివాడ, మచిలీపట్నం, విజయవాడ తదితర ప్రాంతాల భక్తులు స్వామిని దర్శించుకునేందుకు వస్తున్నారు. గ్రామీణ ప్రాంతం కావటంతో ఆలయ ప్రాంగణమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది.



తాజ్‌దర్బార్



అభిషేకం చేస్తున్న నాగమోహన్, లక్ష్మి దంపతులు



తాజుద్దీన్ బాబా

కదం తొక్కిన అసంఘటిత కార్మికులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసన



పామర్రు కూడలి వద్ద ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



కైకలూరులో కార్మిక సంఘ నాయకుల మానవహారం

తోట్లవల్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా అసంఘటిత కార్మికులు కదంతొక్కారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా తోట్లవల్లూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి మెయిన్‌సెంటర్ వరకు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు, టింబర్ డిపో వర్కర్లు, పంచాయతీ పారిశుద్ధ్య వర్కర్లు, ఉపాధి కూలీలు నిరసన ప్రదర్శన జరిపారు. అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, ఉపాధి కూలీలకు దినసరి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కంభం కొండలబాబు, ఏసోబు, డేవిడ్‌రాజు, శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకురాలు వల్లూరు స్వరూపరాణి, రమణ, స్వాతి, ప్రమీల, అంగన్‌వాడీ యూనియన్ ప్రతినిధులు ఉమామహేశ్వరి, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను, వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఓ గంగాధర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద సీఐటీయూ పిలుపు మేరకు బుధవారం సమ్మె నిర్వహించారు. తొలుత సీఐటీయూ కార్యాలయం నుంచి కూడలి వరకు కార్మిక సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు కె ఉమారాణి, పద్మజ, నాగసావిత్రి, భూలక్ష్మి, ఇంటిరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయండి

పామర్రు: ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చే కార్మిక కోడ్స్‌ను రద్దు చేయాలని పీఏసీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యురాలు బొప్పన తోయజాక్షి కోరారు. స్థానిక కేడీసీసీ బ్యాంక్ వద్ద మండలంలోని 11 కేంద్ర సహకార సంఘాల సిబ్బంది, బ్యాంకు సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా కమిటీ సభ్యులు ఎలిశెట్టి వీరరామాంజనేయులు, ఎంప్లాయీస్ అసోసియేషన్ సీఈఓలు కాశీనాథుని ఉమామహేశ్వరరావు, రవికుమార్, హరిసత్య ప్రసాద్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో..

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెదపూడి వంతెన సెంటర్ నుంచి కూచిపూడి సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం కూచిపూడి సెంటర్లో సభను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు డి.రాజారత్నం, వేదవతి, అనితా, శివకుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు దేవామణి, అరుణ, లంకపల్లి విజయలక్ష్మి, మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు ఎస్తేర్ రాణి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు సంఘాల కార్మికులు బుధవారం భారీ ర్యాలీ, ప్రదర్శన, మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, సీఐటీయూ నాయకులు అరుణకుమారి, పద్మ, జ్యోతి, సీతమ్మ, హేమ, విజయలక్ష్మి, పావనీ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: కార్మిక సంఘాలు పార్టీల పిలుపు మేరకు బుధవారం పట్టణంలో నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతం అయింది. సమ్మె కారణంగా పట్టణంలోని వాణిజ్య, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. అన్ని వర్గాల వారు, ప్రజలు ఈ సమ్మెకు మద్దతు ఇచ్చారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: మండలంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా ప్రదర్శన, మానవహారం కార్యక్రమాలు విజయవంతంగా బుధవారం నిర్వహించారు. అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లికార్జునరావు, శ్రావణ్, ప్రఫుల్, వినీత, సుప్రియ, వెంకటేశ్వరరావు, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ధనశ్రీ, నాయకులు అమ్మాజీ, విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు/కలిదిండి: కైకలూరు, కలిదిండిలో సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు, కార్మికులు బుధవారం సమ్మె చేశారు. కైకలూరు ఎంపీడీవో కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో, మానవహారం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. కలిదిండిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్ర నిర్వీర్యం చేస్తోందన్నారు.సీఐటీయూ మండల కార్యదర్శి లాజరు, కలిదిండి సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ అబీదా బేగం, జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో మానవహారం

మండవల్లి: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండవల్లిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు బుధవారం ధర్నా నిర్వహించారు. స్థానిక స్టేషన్ రోడ్‌లో మానవహారం నిర్వహించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మిక కోడ్లను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచి, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

పీఏసీఎస్ ఉద్యోగుల ధర్నా

మొవ్వ: పీఏసీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు బుధవారం మండలంలోని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా చేశారు. ఆ సంఘ కార్యదర్శులు సత్యనారాయణ, పింగళి వెంకటరమణ, నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు నందిపాటి వెంకటేశ్వర్లు, మండవ రత్నగిరి రావు తదిరతులు పాల్గొన్నారు.

డీఎన్నార్ సేవలు అభినందనీయం



తామరకొల్లు వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ చేస్తున్న డీఎన్నార్ అభిమానులు



ముదినేపల్లిలో డీఎన్నార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు

కైకలూరు: వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలను బుధవారం చేశారు. డీఎన్నార్‌కు స్వల్ప అస్వస్థత వలన పుట్టిన రోజు వేడుకనకు దూరంగా ఉన్నారు. ఆయన అభిమానులు, కైకలూరు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు, తామరకొల్లు వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, భోజనం, కైకలూరు ఎస్టీ కాలనీలో పేదలకు వస్త్రాలు, భోజనం అందించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర సెక్రటరీ బలే నాగరాజు, కైకలూరు మండల అధ్యక్షుడు శింగంశెట్టి రాము, నాయకులు అంజి, రజనీకాంత్, రఫీ, నాగు, వైబీఎం సాంబశివరావు, తోట మహేష్, లాజర్, బుర్ల కిరణ్, ఏసుకుమార్, మడక శ్రీను, నాగరాజు, మేడిశెట్టి మహేష్, నిమ్మల శ్రీను, ఫిర్దోస్‌ఖాన్, అనిల్‌కుమార్, గాలిబ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీఎన్నార్ పుట్టినరోజు వేడుకలు

ముదినేపల్లి రూరల్: వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) జన్మదిన వేడుకలు ముదినేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాచూరి రాధా, నాయకులు కూనపురెడ్డి సత్యనారాయణ, రంగిశెట్టి కొండా, రాచూరి కుమార్, ఆనందదాసు శివనాగేంద్ర, చిన్నం సుగుణరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

మొవ్వపాలెం(మొవ్వ): సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలంలోని మొవ్వపాలెం, వేములమడ, వేములమడ శివారు కుంపటివాని గూడెంలో బుధవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పర్యటించారు. పలుచోట్ల తాగునీటి, రహదారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మొవ్వపాలెంలో దివ్యాంగురాలు ప్రమీలరాణి మాట్లాడుతూ తనకు పూర్తి అంగవైకల్యం ఉందని, తన తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని తెలిపింది. తన తల్లి పనికి వెళ్లలేని స్థితిలో ఉందని, తనకు పింఛన్ రూ.15వేలకు పెంచితే గాని కుటుంబం గడవదని పేర్కొంది. ప్రస్తుతం వచ్చే రూ.6వేలతో నెట్టుకు రావటం కష్టంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చింది. ఎమ్మెల్యే స్పందిస్తూ ఉన్నతాధికారులతో చర్చిస్తామని పేర్కొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

అడపా బాబ్జికి నివాళులు



గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు అడపా వెంకటరమణ (బాబ్జి)కి నాయకులు ఘన నివాళులర్పించారు. స్థానిక రాజేంద్రనగర్ లోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో అడపా బాబ్జి జయంతిని జరిపారు. నాయకులు తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీ పెయ్యల ఆదాము, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావు, నాయకులు పాలేటి చంటి, షేక్ బాజీ, ఎంవీ నారాయణరెడ్డి, వెంపటి సైమన్, జ్యోతుల సత్యవేణి, యెషయ్య, పురుషోత్తం, తోట రాజేష్, కె.ఆంజనేయ ప్రసాద్, శేఖర్, శివాజీ, శ్రీనివాసరావు, పండు, సురేష్, రమీజా, సురేఖ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

పమిడిముక్కల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యురాలు అఖిల తెలిపారు. మండలంలోని లంకపల్లి గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. అనంతరం డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ కృష్ణమోహన్, ఏఎన్ఎం వసంత, ఎంఎల్‌హెచ్‌పీ స్వాతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రమ్ముల ఏర్పాటు

పామర్రు: విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదారి పామర్రు పరిధిలో ఉన్న ప్రదేశాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో డ్రమ్ములను ఏర్పాటు చేసినట్లు సీఐ సుభాకర్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ రహదారి–65లో డ్రమ్ములను ఏర్పాటు చేశారు.

ఆలయ భూమికి నేడు కౌలు వేలం

తోట్లవల్లూరు: చాగంటిపాడులోని సోమేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములకు గురువారం కౌలు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ హరి దుర్గానాగేశ్వరరావు తెలిపారురు. ఆర్ఎస్ నంబరు 125/1లో ఉన్న 8.95 సెంట్ల భూమికి మూడేళ్ల కాల పరిమితితో ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు అధికారుల సమక్షంలో కౌలు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు

పామర్రు: పారిశుద్ధ్యంపై ప్రతి పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాలకు ఆర్థిక వనరులను సమకూర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓ కె కన్నమనాయుడు పేర్కొన్నారు. స్థానిక బాపూజీపేట ఏరియాలో శానిటేషన్‌పై ఇంటింటి సర్వేను బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ బండి వస్తోందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తడి,పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు రోజూ ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించి దానిని డంపింగ్ యార్డులోకి తరలించాలన్నారు. డంపింగ్ యార్డులో చెత్తతో పలు రకాల యూనిట్‌లను తయారు చేసి, వాటి ద్వారా ఎరువులను ఉత్పత్తి చేయించాలన్నారు. దీని వలన పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. చెత్త సేకరణపై స్థానిక ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె జ్యోతి, ఈఓపీఆర్డీ కిషోర్, పామర్రు కార్యదర్శి అబ్దుల్ సలీం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

అరుణాచలం ప్రత్యేక రైలుకు స్వాగతం

కైకలూరు: నరసాపురం–అరుణాచలం మధ్య తిరువన్నామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు బుధవారం కైకలూరు స్టేషన్‌లో మొదటిసారి నిలిచింది. పలువురు ఆధ్యాత్మికవేత్తలు, సాయి మందిర సభ్యులు స్వాగతం పలికారు. రైలు సిబ్బందిని సన్మానించారు. సిబ్బంది మాట్లాడుతూ 07219 నంబర్‌తో ఈ రైలు ప్రతి బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నరసాపురంలో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 5 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు అక్కడ బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజాము 3 గంటలకు నరసాపురం వస్తుందన్నారు. కైకలూరులో మధ్యాహ్నం 2 గంటలకు 38 నిమిషాల నిలుపుదల ఉందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ విఠల్‌రావు, వైస్ ఎంపీపీ ఎం. రామకృష్ణ, నాయకులు త్రినాథరాజు, వాసురాజు పాల్గొన్నారు.

బీమా ప్రీమియం చెల్లించాలి

ముదినేపల్లి రూరల్: మండలంలో వరిసాగు చేస్తున్న రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించి పంటలకు రక్షణ పొందాలని మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి అన్నారు. మండలంలోని గురజ, పెనుమల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో ఎకరాకు రూ.840 ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలన్నారు.

మండవల్లి: రైతులు పంటల బీమా పథకం కింద ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం చెల్లించి ప్రకృతి విపత్తులు వలన కలిగే పంట నష్టం తిరిగి పొందొచ్చని ఏడీఏ జి.వెంకటమణి తెలిపారు. మండవల్లిలో ఆమె బుధవారం మాట్లాడుతూ రైతులు బ్యాంకు రుణాలు తీసుకుంటే బ్యాంకు వారే ప్రీమియం మినహాయించి జిల్లాకు నిర్దేశించిన పంటల బీమా ఏజెన్సీకి చెల్లిస్తాయని తెలిపారు.

పమిడిముక్కల: పంటలను సాగు చేసే రైతులు, కౌలురైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని గన్నవరం వ్యవసాయ సహాయకులు ఎం.సునీల్ తెలిపారు. మండలంలోని పమిడిముక్కల, హైడికొండలపాలెంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ గణేష్‌రెడ్డి, ఏఈఓ సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.